

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 10 మే 2025 పేజీలు 9




# ఆ మామిడి పండ్లు యమ డేంజర్!

▶▶ రసాయనాలతో పండ్లను మాగ పెడుతున్న వ్యాపారులు ▶▶ మామిడి కాయలపై రసాయన మిశ్రమాలతో విక్రయాలు ▶▶ ఇష్టంగా తింటూ, రోగలపాలవుతున్న జనం ▶▶ ఉమ్మడి కీసర మండలంలో మొక్కుబడిగా ఆధికారుల తనిఖీలు



పండ్లలో మహారాజు వంటిది మామిడిపండు. వేసవిలో బంగారు వన్నె మామిడిపండు, నిగనిగలాడుతూ పండ్లలా కనిపించేవన్నీ పక్వానికి తగిన పండ్లు కాదు చూసేందుకు. చక్కగా ఉండి సువాసనలు వెదజల్లుతూ నోరి రింప చేస్తాయి. వేసవిలో చేస్తాయి. ఇందులో ప్రతి ఒక్కరికి 20 చూడాలనిపించడం సహజము. దీనినే కొందరు వ్యాపారస్తులు క్యాష్ చేసుకుంటు న్నారు. నిషేధిత రసాయనాలును వినియోగిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు. కార్బైడ్ గ్యాస్, ఎవిలిన్ రసాయనాలు చల్లి మామిడి పండ్లను మాగపండిస్తున్నారు.

కీసర, మేజర్‌న్యూస్, (మే 09): పురాణాల్లో భాగంగా శ్రీకృష్ణ దేవరాయల తల్లి అనారోగ్యంకు గురై మంచాన పడింది. అయితే ఆమె చివరగా తన కుమారుడిని ఓ కోరిక కోరింది. ఆ కోరిక ఎం అంటే తనకు మామిడి పండు తినాలన్న దృఢమైన కోరికను కుమారుడు శ్రీ కృష్ణ దేవరాయల ముందుంచింది. మిగతా 2లో

# హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనులు పరిశీలన



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 09): ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హెల్త్ సబ్‌సెంటర్ పనులను శుక్రవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం పేదల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం విషయంలో అధిక ప్రాధాన్యతనిస్తూ అందుకు అనుగుణంగా ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శ్యాంసుందర్, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, అంబటి రాజు, శివలింగం, అందె మోహన్, శ్రీనివాస్, ఖదీర్, శ్రీశైలం, వెంకటేశ్ గుప్తా, పులిమామిడి రాజేశ్ గౌడ్, రాము ముదిరాజ్, అజయ్, రాహుల్, సాయికిరణ్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# మన్మరి గ్రామంలో బడిబాట



▶▶ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల గురించి అవగాహన కల్పించిన హెచ్‌ఎం బసప్ప బృందం
▶▶ మన మన్మరి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం
▶▶ వేసనాలకు బానిసలై చదువును నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు అంధకారమే
▶▶ ఆర్థిక స్తోమత బాగాలేని తల్లిదండ్రులు ప్రెస్టీజ్ కోసం పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపి ఇబ్బందులు పడొద్దు

షాబాద్ మేజర్ న్యూస్ ( మే 09 ): జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ హెచ్‌ఎం బసప్ప బృందం మన్మరి గ్రామంలో ఉదయం 6 గంటలకే ఇంటింటికి తిరిగి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదంద్రులకు ప్రభుత్వ పాఠశాల గురించి అవగాహన కల్పించారు. మిగతా 2లో

### జల మండలి అధికారులు

# సమస్యలపై దృష్టి సారించాలి...





మణికొండ మేజర్ న్యూస్ (మే 09): జల మండలి అధికారులు ప్రజల సమస్యలపై పోకస్ పెట్టాలని సీతారాం దూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజా సమస్యలు తెలుసుకునే కార్యక్రమం ద్వారా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమం మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ పరిధి అల్కాపూర్ రోడ్ నెంబర్1లో నాయకులు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా స్థానికులు మాట్లాడుతూ జల మండలి లైన్ మెన్‌లు ఇష్టానుసారంగా నీటిని విడుదల చేస్తున్నారని ఏదైనా అడిగితే పైనుండి నీరు రావట్లేదని అన్నారు. అలాగే కానలీలలోని ఇష్టారీతిగా చెత్తను పెరుకుందని, వీధి లైట్లు వెలగడం లేదని, దొమల బెడుద ఎక్కువ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, బోమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, షేక్ ఆరిఫ్ మహ్మద్, రాజేంద్రప్రసాద్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, కలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ మామిడి పండ్లు యమ డేంజర్!



***మొదటిపేజీ తరువాయి...*** అయితే ఆమె కోరిక సమయంలో డిసెంబర్ మాసం. అయితే ఆ తల్లి కోరిక మేరకు కృష్ణ దేవరాయలు తన సైనికులను అన్ని మూలలకు పంపారు. కాని ఫలితం లేకపోయింది. చివరకు అతన్ని తల్లికి మామిడి పండు తినాలన్న కోరిక తీరకుండా మరణించింది. దీంతో అప్పటి నుంచి కృష్ణ దేవరాయలు తన తల్లి జయంతి రోజు బంగారు మామిడి పండ్లను తయారీ చేయించి ప్రజలకు పంచుతూ వచ్చారన్నది చరిత్ర. దీన్నిబట్టి పండ్లలో మామిడి పండ్లకు ఉన్న ప్రత్యేకత ఏమిటో గ్రహించవచ్చు. అయితే అటువంటి మామిడి పండ్లు ప్రస్తుతం రసాయాన పండ్లుగా మారాయి. ప్రస్తుతం వీటిని తింటే అమృతమైన మధురమేమో కాని.. రోగాల బారిన పడటం ఖాయమంటున్నారు అధికారులు. వేసవి వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరికి గుర్తు వచ్చేది మామిడి పండు. ఈ పండ్లను పసిపిల్లవాడి నుంచి పండు ముసలి వరకు ఇష్టపడుతారు. అందుకే మామిడి అంటే ఫలరాజుగా పిలువబడుతుంది. అయితే ఇంత వరకు బాగానే ఉన్నా.. ప్రస్తుతం మామిడి పండ్లను తినేవాళ్లు ఆ మామిడి పండ్లు సహజసిద్ధంగా పండినవా లేక కృత్రిమ రసాయన కార్బైడ్తో పండించిన మామిడి పండ్లా అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. లేకపోతే వాటిని తినగానే మన ఆరోగ్యం గుల్ల కావడం ఖాయం. ముఖ్యంగా మామిడి పండ్లను కార్బైట్ తో మాగపెడితే ఏమాత్రం ఆరోగ్యానికి మంచిది కాదు. రసాయనాలతో మాగబెట్టిన మామిడి పండ్లు మన ఆరోగ్యం పైన తీవ్ర ప్రభాదాన్ని చూపిస్తాయి. ముఖ్యంగా కార్బైడ్ తో మాగబెట్టిన మామిడి పండ్లను తినడం వల్ల క్యాన్సర్ కారకాలుగా కూడా మారే ప్రమాదం ఉంటుంది.

కృతిమంగా మాగబెట్టిన పండ్లను గుర్తుపట్టడం ఇలా !

కృతిమంగా కార్బైడ్ 1తో మాగబెట్టిన మామిడి పండ్లను తినకూడదు. ఇక బయట మామిడి పండ్లు కొనేవాళ్లు ఆ మామిడి పండ్లు కార్బైడ్ తో పండించినవా లేక సహజంగా పండినవా అనేది తెలుసుకోవడం పెద్ద కష్టమేమి కాదు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటే మామిడిపండు ఏవిధంగా పండిందో అర్థం చేసుకోవచ్చు. కార్బైడ్ మామిడికి సహజంగా పండిన మామిడికి తేడా ఇదే కార్బైడ్తో పండించిన మామిడిపండ్లు పండు మొత్తం ఒకే రంగులోఅక్కడక్కడ ఆకుపచ్చని నల్లని మచ్చలతో ఉంటుంది. అదే సహజసిద్ధంగా పండిన పండు కాస్త ఎరుపు, పసుపు రంగు కలిసిన మిక్స్ కలర్లో కనిపిస్తుంది. సహజంగా పండిన మామిడిపండ్లను నొక్కితే చాలా సాఫ్ట్ గా పండిన వాసనతో కమ్మగా అనిపిస్తుంది. అదే కార్బైడ్ తో పండిన మామిడి పండు అంత సాఫ్ట్గా ఉండదు. వాసన కూడా పండు వాసన రాదు.

కార్బైడ్తో పండిన పండును ఇలా గుర్తించొచ్చు..

కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లను నీళ్లలో వేస్తే అవి నీటిలో తేలుతాయి. అదే సహజంగా పండిన మామిడి పండులో రసం ఎక్కువగా వస్తుంది. తినడానికి చాలా స్వీట్ గా ఉంటుంది. కార్బైర్ తో పండిన మామిడి పండ్లు పెద్దగా కనంరాదు. అలాగే అంత స్వీట్గా కూడా ఉండవు. పండు రంగును, రుచి పండు స్వభావాన్ని చూపీ కార్బైడ్తో పండిందా? లేక న్యాచురల్గా పండిందా అనేది తెలుసుకోవచ్చు. కనుక మామిడి పండ్లు తినేవారు ఈ విషయాలను గుర్తు న పెట్టుకొని నాచురల్ పండ్లని ఎంపిక చేసుకొని తినండి.

రసాయనాలతో మాగబెడుతున్న పట్టించుకోని అధికారులు

ముఖ్యంగా గాలులకు రాకపోయిన మామిడి పండ్లను వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రసాయనాలతో మాగబెడుతున్నారు. ఆక్రమాలు సాగుతున్న అధికారులు దాడులే కనుమరుగైయ్యాయి. ముందు చల్లడంతో మూడు రోజులకే పక్వానికి వచ్చిన మామిడి పండ్లను విక్రమంకు మార్కెట్లో ఉంచుతున్నారు.అయితే ఇవ్వేవి తెలియని ప్రజలు కోనుగోళ్లు చేసి తినడం వల్ల ఆనారోగ్యం పాలవుతున్నారు. మామిడి పండ్లతో పాటు ఇటీవల కాలంలో ఇతర పండ్లను కూరగాయలను సైతం రసాయానాలతో మాగబెట్టడం సహజంగా మారింది. ఏటా ఆ సీజన్కు తగ్గట్లు వీరు పండ్లను రసాయనాలతో మాగించి పెద్ద ఎత్తున అమ్మకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు.

మొక్కుబడిగా తనిఖీలు :

ఆహార ప్రమాణాల చట్టం ప్రకారం కార్టైడ్తో పండ్లు మాగబెట్టిన వారికి, అమ్మెవారికి ఏడాది జైలు, రూ.3 లక్షల వరకు జరిమానా విధించే అవకాశముంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో కొందరు వ్యాపారులు పండ్లను మాగబెడుతున్నా..అధికారులు తొంగి చూడటం లేదని విమర్శలున్నాయి. వాస్తవానికి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ కమిటిలో ఫుడ్ కంట్రోలింగ్ శాఖ పౌరసరఫరా శాఖ, కార్పోరేషన్, మున్సిపల్ శాఖలతో పాటు పలు శాఖలను ఇందులో కమిటీ సభ్యులుగా నియమించాల్సి ఉంటుంది. ఎక్కడ మామిడి పండ్లను ఆసహజంగా మాగబెడుతున్నారో అక్కడకు వెళ్లి పరిశీలించాలి. ఎవరైన రసాయానాలను వినియోగించి పండ్లను మాగబెడుతప్పుట్లు గుర్తిస్తే చర్యలు తీసుకోవాలి. మొదటి సారిగా వార్నింగ్ కల్పించాలి. ఒక రెండవ సారి పట్టుబడితే జరిమాన విదించాలి. అవసరమైతే కల్తీకింద కేసులు నమోదు చేయవచ్చు. అయితే కేవలం పండ్లు విక్రయించే వారిపై కేసులు రాసి జరిమానా విధిస్తున్నారు కాని పండ్లను రసాయణాలతో మాగబెడుతున్న పండ్ల మార్కెటర్లపై ఎటువంటి తీసుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

# మన్మరి గ్రామంలో బడిబాట

***మొదటిపేజీ తరువాయి...*** ఆర్థిక స్తోమత బాగాలేని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించి అనవసరంగా డబ్బులు టైం వృధా చేసుకోకూడదని తెలియజేశారు. మన్మరి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకొని మంచి ఉత్తీర్ణత సాధించటానికి ప్రతిక్షణం తపన పడుతున్నామని అన్నారు. మా తపనకు తోడు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సపోర్ట్ చేయాలని తెలియజేశారు. గత మూడు సంవత్సరాలుగా మన్మరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్, స్మార్ట్ క్లాసెస్ డిజిటల్ క్లాసెస్ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్సెస్ స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చదువులో ముందుంటున్నారని అన్నారు. కావున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి డబ్బులను సమయాన్ని ఆదా చేసుకోవాలని తెలియజేశారు.

# హెల్త్ క్యాంప్..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మాతృదినోత్సవం సందర్భంగా రెనోవ హస్పటల్%ఁ%ఇప్పియాన్ పెయిన్ మేనెజ్మంట్ హస్పటల్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్ యస్. యస్. ఓల్డ్ఏజ్ హోమ్ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి వారధి ఫౌండెషన్ చైర్ పర్శన్ హేమలత రెడ్డి యస్. యస్. ఓల్డ్ ఎజ్ హెూం సెక్రటరి కవిత విజయసారధి జీవనది ఫౌండేషన్ ఇంటి లక్షీ దుర్గ శ్రీలత రఘుప్రియ పాల్గొన్నారు.



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఆది శంకరాచార్య జయంతి ఉత్సవాలు సువర్ణ భారతీ గో శాల తత్వం చారిటబుల్ ట్రస్ట్ మరియు ఆది శంకర భక్త సమాజం సంయుక్తాధ్వర్యం లో విజయవంతంగా జరిగాయి. తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ నేతృత్వం లో జరిగిన ఈ ఉత్సవాల ఆఖరు రోజు పద్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగ ఫణి శర్మ ప్రవచనం ఏర్పాటు చేసారు. ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రతిష్ఠను ప్రధాన నరేంద్ర మోది పెంచినట్టు గా, పాకిస్తాన్ ను ధీటుగా ఎదుర్కున్న రీతిని కవిత్వం రూపం లో ప్రేక్షకుల కు వినిపించారు. దాంతో పెద్ద పెట్టున భారత్ మాతా కి జై, జై శ్రీ రామ్ అంటూ నినాదాలు చేశారు. అది శంకర భక్త సమాజం అధ్యక్షులు టి రమేష్ గుప్తా, కార్యదర్శి కే సతీష్,లు నాగ ఫణి శర్మ ని సన్మానించారు. పావని, రజిత, నాగేష్, వాణి, శర్వాణి, రవి , శ్రీని వాస్ శాస్త్రి , వేద పండితులు సిద్ధార్థ శర్మ,ఇతరులు ఉత్సవాల్లో పర్యవేక్షణ చేశారు.

## కాప్రాలో యథేచ్ఛగా ఆక్రమ నిర్మాణాల జోరు

కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ పరిధిలో ఆయా డివిజన్ లలో నిబంధనలను ఉల్లంఘించి చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. సర్కిల్ వ్యాప్తంగా చూసినా బంపర్ ఆఫర్ కొనసాగుతుందనే దోరణి కనిపిస్తోంది. స్టిల్ ప్లస్ టు అనుమతులు ఉంటే చాలు పెంట్ హౌస్, అదనపు అంతస్తుల నిర్మాణం చేసుకోవచ్చు. కాప్రా సర్కిల్ పరిధిలో ప్రస్తుతం ఇదే తంతు కొనసాగుతుంది.

# తెలంగాణలో మొట్టమొదటి ప్రత్యేకమైన సెర్టా షోరూమ్ ప్రారంభం

**- సెర్టా రాబోయే 12 నెలల్లో హైదరాబాద్లో ఐదు కొత్త ప్రత్యేక షోరూంలను - రాబోయే రెండు సంవత్సరాల్లో తెలంగాణలో 10, రాబోయే రెండు సంవత్సరాల్లో భారతదేశం అంతటా 100 ప్రారంభించాలని యోచన - సెర్టా ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నితిన్ గుప్తా - వచ్చే ఏడాదిలో సెర్టా ?200 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా పనిచేస్తుంది**




హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అతిపెద్ద, విశ్వసనీయమైన మ్యాట్రెస్ (పరుపుల) తయారీ సంస్థ లిసెర్టాలి . తెలంగాణ రాష్ట్రంలోని తమ తొలి ఎక్స్లూజివ్ షోరూమ్ను హైదరాబాద్ ఖాజాగూడ లో శుక్రవారం ప్రారంభించింది. ఈ గ్రాండ్ ఓపెనింగ్ను సెర్టా ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ నితిన్ గుప్తా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెల్స్ %ఁ% మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్.కె. మల్హోత్రా, సేల్స్ హెడ్ ఉదయ్ దుబే, స్థానిక భాగస్వామి డెకర్ వరల్డ్ సిలెక్ట్కి చెందిన అంకిత్ గోయల్ హాజరయ్యారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి అనేక మంది ప్రముఖ ఆర్కిటెక్ట్స్, ఇంటీరియర్ డిజైనర్లు మరియు ఇండస్ట్రీ నిపుణులు హాజరై నారు. వారాహమూర్తి ఫ్లెక్సిరబ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే న్యూ ఢిల్లీకి చెందిన సంస్థ, సెర్టా బ్రాండ్కు ఇండియాలో లైసెన్స్ పొందిన తయారీదారు. సెర్టా బ్రాండ్కి 90 సంవత్సరాల చరిత్ర ఉంది, ఇది లిలి150 కంటే ఎక్కువ దేశాల్లో అందుబాటులో ఉంది. ఇది పోచర్ పెర్ఫెక్ట్ స్పైరల్ స్ప్రింగ్ టెక్నాలజీ, ఎయిర్ సపోర్ట్ ఫోమ్ వంటి ఆధునిక సాంకేతికతలతో పేరుగాంచింది.

తెలంగాణ మార్కెట్పై దృష్టి %-% రూ.200 కోట్ల టర్నోవర్ లక్ష్యం

ఈ సందర్భంగా మాట్లాడుతూ నితిన్ గుప్తా తెలిపారు, తదుపరి 12 నెలల్లో హైదరాబాద్లో ఐదు ఎక్స్లూజివ్ స్టోర్లను, అలాగే వచ్చే రెండేళ్లలో తెలంగాణలో మొత్తం 10 స్టోర్లను ప్రారంభించాలనే మా లక్ష్యం ఉంది. దీంతో పాటు టర్నోవర్ను ప్రస్తుతం ఉన్న రూ.100 కోట్ల నుంచి రూ.200 కోట్లకు పెంచాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ షోరూమ్లో అత్యంత ప్రీమియం ఉత్పత్తులైన సెర్టా ఆర్కిటిక్ కూడా ప్రదర్శించబడింది. ఇది భారతదేశంలోనే అత్యంత చల్లదనం కలిగిన పరుపుగా పరిగణించబడుతోంది. ఇది 15 రెట్లు అధిక కూలింగ్ పవర్ కలిగి ఉంది. ఇందులో ప్రత్యేకమైన కూల్టెక్స్ సిస్టమ్ ఉంటుంది. దీని ధర రూ. 2.78 లక్షల నుండి రూ. 4 లక్షల వరకు ఉంటుంది (సైజ్పై ఆధారపడి ఉంటుంది).

ప్రీమియం ధరల శ్రేణిలో విస్తృత ఎంపిక

సెర్టా మ్యాట్రెస్ (పరుపుల) రూ.30,000 నుండి రూ.4 లక్షల వరకు ధరల శ్రేణిలో అందుబాటులో ఉన్నాయి. సెర్టా 2012లో భారతదేశంలో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన తర్వాత ఇప్పటి వరకు 35 ఎక్స్లూజివ్ షోరూమ్లు 200కి పైగా డీలర్ అవుట్లెట్లు ఏర్పాటుచేసింది. దక్షిణ భారతదేశంలో బెంగళూరు, చెన్నై, కోయంబత్తూర్, ఆంధ్రప్రదేశ్లో విస్తృతంగా ఉన్నది.

భారత లగ్జరీ మాంద్యం మార్కెట్ వేగంగా పెరుగుతోంది

భారతదేశంలో ఆర్గనైజ్డ్ లగ్జరీ మాంద్యం మార్కెట్ విలువ రూ.500 కోట్లు కాగా, అన్ఆర్గనైజ్డ్ మార్కెట్ రూ.15,000 కోట్లు గా అంచనా వేయబడింది. ఇది సంవత్సరానికి లిలి20%-%25%లిలి వృద్ధిరేటుతో పెరుగుతోంది. హైదరాబాద్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సెర్టా వంటి ప్రీమియం బ్రాండ్లకు విస్తృత అవకాశాలున్నాయి. ఉదయ్ దుబేలిలి మాట్లాడుతూ, ఇండియాలో లగ్జరీ మ్యాట్రెస్ (పరుపుల) విభాగం కొన్ని ప్రధాన బ్రాండ్లకే పరిమితమైంది. ఈ విభాగం ఆరోగ్యంపై పెరుగుతున్న అవగాహన, ఆదాయాల పెరుగుదల, రియల్ ఎస్టేట్ మరియు హాస్పిటాలిటీ రంగాల వృద్ధితో వేగంగా విస్తరిస్తోంది" అని చెప్పారు. స్థానిక భాగస్వామి అంకిత్ గోయల్ మాట్లాడుతూ 1960లలో చాలా మంది భారతీయులు నేలపై నిద్రించేవారు. అప్పట్లో కేవలం 2% మాత్రమే మాంద్యాలు ఉపయోగించేవారు. 1980లలో ఆధునిక మాంద్యం రంగం ప్రారంభమైంది. ఇప్పుడు హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ బూమ్ కారణంగా గుణాత్మక మాంద్యాల డిమాండ్ పెరుగుతోంది" అని అన్నారు.

# తేలని"భూ"సర్వే పంచాయతీ...

## ◆హద్దులు చూపని డిఐ శివకుమార్



**పూడుర్, మేజర్ న్యూస్ (మే 9):**
ఇరు వర్గాల మధ్య ఉన్న భూ సమస్యను తేల్చి న్యాయం చేయాలని సయ్యద్ ఇంత్యాజ్ పటేల్ అన్నారు. పూడుర్ మండల పరిధిలోని మన్నెగూడ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 49/2, సర్వే నంబర్ 51 లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి హద్దులు తేల్చాలని డిఐ ని సంప్రదిస్తే ఇరువర్గాల మధ్య భూ తగాదాలు అధికారులు ఎటూ తేల్చలేక పోయారని తెలిపారు. 49/2 సర్వే నంబర్ లో ఉన్న భూమిని కొందరు కొనుగోలు చేసి గ్రామపంచాయతీ నుండి పర్మిషన్ తీసుకొని నిర్మాణాలు చేపట్టడంతో గ్రామస్తులు అబ్జెక్షన్ చేయడం జరిగింది. భూ సమస్య తేలని కారణంగా 51 సర్వేనంబర్ హద్దులు చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. 49/2 సర్వే నంబర్లు కొంతమంది హైదరాబాద్ చెందిన వ్యక్తుల నుండి భూమి కొనుగోలు చేసి ఇండ్ల నిర్మానాలు చేపడుతున్న క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లు తెలుస్తుంది. పలుమార్లు సర్వే చేసిన ఫలితం లేదని వాపోయారు. సరైన హద్దులు లేని కారణంగా 49/2 సర్వే నంబర్ లో ఉండవలసిన భూమి 51 సర్వే నంబర్లు చూపిస్తున్నట్లు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు సమయానంతో ఇరువర్గాల మధ్య ఉన్న భూ సమస్యను పరిష్కారం చేసి న్యాయం చేయాలని ఇరువర్గాల ప్రజలు కోరుతున్నారు. అధికారులు భూ సమస్యలు సమస్యల పరిష్కారంలో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా 49 సర్వే నంబర్ భూమి ఎక్కడ ఉందో సరైన హద్దులు చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు లేనిపక్షంలో న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## డిసిఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన

## వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్...



**పరిగి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09).**
పరిగి మండలంలో పరిగి సుల్తాన్ పూర్ గ్రామంలోని డిసిఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సెంటర్ కి వచ్చిన ధాన్యాన్ని వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా సెంట్ ఇన్చార్జిలకు ఆదేశాలిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 128 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు 13,425 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసి రైతులకు సుమారుగా రూ. 12.88 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. కొనుగోలు చేసిన వరి దాన్యమును రైస్ మిల్స్ పంపినట్లు తెలిపారు. ఇట్టి తనిఖీల లో డిఎస్ఓ వి మోహన్ బాబు, డిఎం శ్రీ డి మోహన్ కృష్ణ ఈ యొక్క తనిఖీలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడిపల్లి ,మేజర్ న్యూస్ (మే 09):విద్యుత్ ఉండని ప్రాంతాలలో 11కేవీ పీఅండ్ కాలనీ ఫీవర్ పరిదిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనుల మరమత్తుల కారణంగా 33/11 కేవీ పీఅండ్ టి కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 5.00 గంటల వరకు , పీఅండ్ టి కాలనీ,బుద్ధానగర్, వరంగల్ హైవే దగ్గర కరెంట్ వేయబడుతుందని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ చెన్నారెడ్డి తోట ఫీడర్ పరిదిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా 33/11 కేవీ పీర్జాదిగూడ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3.00 నుంచి 4:30 గంటల వరకు రాఘవేంద్ర నగర్,మల్లికార్జున నగర్, అరోరా పీజీ కాలేజ్ ఏరియా లలో కరెంటు నిలిపివేయబడుతుందని, 11కే పెద్దమ్మగుడి ఫీడర్ పరిదిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనుల మరమత్తుల కారణంగా 33/11 కేవి చెంగిచెర్ల సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11.00 గంటలవరకు జైశ్రీరాం కాలనీ, కనకదుర్గా నగర్, అణుశక్తి నగర్,సిరిపురం కాలనీ. గాంధీ నగర్, పెద్దమ్మగుడి ఏరియాలో కరెంటు నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించాలనిఏఈ తెలిపారు. 11కేమి ప్రగతి నగర్ ఫీడర్ పరిదిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనుల మరమత్తుల కారణంగా 33/11 కేవీ పీఅంక్లో కాలనీ సబ్ స్టేషన్ పరిధిలోశనివారం ఉదయం 9.00 గంటల నుంచి 11.00 గంటల వరకు ఫీఅండ టీకాలనీ, కమళానగర్ సుమ రెసిడెన్సి గురుఎన్ క్లేవ్ అయోద్య కాలనీలలో కరెంట్ నిలిపి వేయబడుతుందని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవి ఆర్టీసీ కాలనీ ఫీడర్ పరిదిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా 33/11 కేవీ చెంగిచెర్ల సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం9.00 నుంచి 11.00 గంటల వరకు సాయి రెసిడెన్సి, వెంకటాద్రి నగర్, ఆదర్శ్ నగర్. ఆస్ఆర్ నగర్, ఆర్టీసీ కాలనీలలో కరెంటు నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ హరినాద్ సగ్గు ఓ ప్రకటనలో తెలిపారు.



## నీటిని పొదుపుగా వాడుకోవాలి....

### ◆కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజాపుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ రావులగల్ల వెంకటేష్ .



**పరిగి.మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09).**
నీటిని పొదుపుగా వాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజాపుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ రావులగల్ల వెంకటేష్ లు అన్నారు. పరిగి మండల పరిధిలోని చిట్యాల్ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన బోర్ వేయడం వేశారు. ఈ సందర్భంగా చిట్యాల గ్రామ కాంగ్రెస్ నాయకులు రాజా పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ రావులగల్ల వెంకటేష్ లు మాట్లాడుతూ గ్రామంలో నీటి కొరత ఎద్దటి తలెత్తకుండా ముందస్తుగా సమస్యను గుర్తించి బోర్ వేయడం జరిగింది అన్నారు. గ్రామంలో నీటి సమస్య లేకుండా చేస్తామని అన్నారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. నూతనంగా మంచి నీరు బోర్ వేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ పరమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాలెపల్లి చెన్నయ్య, గ్రామ ప్రజలు మక్తాల రవి, నర్సింలు, గోపాల్, చెన్నయ్య, సాయిలు, మెయినోద్దీన్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మురళి నాయక్ మరణంపై తీవ్ర ద్రిగ్బంతి వ్యక్తం చేసిన

## పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి......

**పరిగి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09).**





జమ్మూకశ్మీర్ లో పాకిస్తాన్ పైన జరుగుతున్న యుద్ధ వాతావరణంలో ప్రాణాలూ కోల్పోయిన తెలుగు యువకుడు, గిరిజన యువకుడు భారత సైనికుడు మురళి నాయక్ మరణం మనసును కలిచివేసిందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తునట్లు తెలిపారు. ఇలాంటి సమయంలో మన దేశానికి ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా అండగా నిలవాలని , యుద్ధం చేసే ప్రతి సైనికుడు క్షేమంగా ఉండాలని ఆయన కోరారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

### ◆ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 09)**
ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పరిధిలోని పిరంపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగి ఉండాలన్నారు. తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, మండల నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# యువతకు మొండి చెయ్యి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**▶▶ సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి ▶▶ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు యాధిష్**



మహేశ్వరం, మేజర్‌న్యూస్( మే 9) :రాజీవ్ యువశక్తి పథకం కింద ఇచ్చే సబ్సిడీలో సిబిల్ స్కోర్ నిబంధన తీసివేయాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు టి యాధిష్ తెలిపారు.శుక్రవారం మండలంలో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యాధిష్ మాట్లాడుతూ...నిరుదోగ్య యువతకు 5 లక్షల రుణాలు ఇస్తామని ఆశ చూపి , దరఖాస్తూలు తీసుకుని ఇప్పుడు బ్యాంక్ సిబిల్ స్కోర్ పేరిట కర్రీలు పెట్టి నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.అసలే విరుద్యోగులని వారికి సిబిల్ స్కోరు ఎక్కడ ఉంటుదని ఎక్కడ నుండి తీసుకువస్తారని ప్రశ్నించారు.ఈ ప్రభుత్వానికి చిత్త శుద్దిలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువశక్తి వికాస పథకం కింద దాదాపు 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం కొత్తగా అభ్యర్థులకు సిబిల్ స్కోర్ ఉంటేనే పథకానికి అర్హత ఉంటుందని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సిబిల్ స్కోర్ పెడితే చాలామంది నిరుద్యోగ యువ కులు నష్టపోయే ప్రమాదం ఉందని, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఉద్దేశ్య పూర్వకంగానే నిరుద్యోగులను మోసం చేయడానికి సిబిల్ స్కోర్ విధానాన్ని తీసుకొచ్చారని అన్నారు.నిజంగా చిత్త శుద్ధి ఉంటే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇచ్చి నిరుద్యోగులకు చేయూత ఇవ్వలని డిమాండ్ చేశారు.

# ప్రజలకు అండగా కేంద్ర ప్రభుత్వ పథకాలు

## మోదీ చిత్రపటానికి పాలాబిషేకం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 09):దేశంలోని ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అండగా నిలుస్తున్నాయని, నరేంద్ర మోదీ పాలన దేశ ప్రజల మనస్సును చూరగొనిందని బీజేపి ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ అన్నారు. శుక్రవారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని భూర్గుల గ్రామంలో గావ్‌చలో భస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెల్లి బీజేపి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. భారతదేశ గౌరవాన్ని పెంపొందించే క్రమంలో మోదీ సర్కార్ నిర్వహిస్తున్న ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా కొనసాగుతుందన్నారు. సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్న ప్రధాని మోదీ వెంట యావత్ దేశ ప్రజలు నిలుస్తున్నారన్నారు.



అనంతరం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు కురుమన్న, నాయకులు ప్రశాంత్ ముదిరాజ్, మండల ప్రదాన కార్యదర్శి రగుగౌడ్, లీగల్ అడ్వయిజర్ లింగం, కృష్ణ, మధు, మహేష్, యాదయ్య, శ్రీశైలం, శివ, కరుణాకర్, రమేశ్, జంగయ్య, చంద్రశేఖర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# షణ్ముఖ ఎడ్యుకేషన్ సొసైటీ విద్యా సంస్థలకు భూమి పూజ

**- విద్యార్థులకుఅత్యాధునికమైన నాణ్యమైన విద్యను అందించాలి - "మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి"**



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 09): విద్యార్థులకు అత్యాధునికమైన నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ గ్రామంలో 10 ఎకరాల అంతర్జాతీయ స్థాయిలో అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మించిన షణ్ముఖ ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యాసంస్థలకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి హాజరై, ఆమె చేతుల మీదగా భూమి పూజ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యాసంస్థల చైర్మన్ రంగమోహన్ చౌదరి, డైరెక్టర్ డాక్టర్ జ్ఞానీప్,డాక్టర్ లక్ష్మీ చైతన్య, విజయ్ కృష్ణ, హేమ, మీర్ పేట్, బడంగ్ పేట్ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, రామిడి రామ్ రెడ్డి, స్కూల్ సంస్థల యజమాన్యం ముత్యంరెడ్డి, సత్తిరెడ్డి, వీరు రెడ్డి, రమణా, మాజీ కార్పొరేటర్లు, నాయకులు మాధురి రమేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.




# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 09) : ఆమనగల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాలే మల్లయ్య సోదరుని కుమారుడి వివాహం శుక్రవారం పట్టణంలోని వెంకట నరసింహ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు . వివాహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట వసుపుల జంగయ్య ,మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం కేశవులు, జగన్, ఖాదర్ ఖాద్రి , వెంకటేశ్వర్లు గౌడ్ శ్రీశైలం, మహేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 09): వేసవి యాక్షన్ ప్లాన్ లో భాగంగా లెనిన్ నగర్ సెక్షన్ లోని 11 కెవి జనప్రియ ఫీడర్లో మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, నగర్ పాత కొత్త బస్తీలు, జనప్రియ మహానగర్ అన్ని బ్లాక్లులు, అదేవిధంగా బడంగ్ పేట్ పరిధిలో హుడా కాలనీ, లెనిన్ నగర్, డబల్ బెడ్ రూములు, రైతు బజార్, గండ రెడ్డి కాలనీ, భీష్మ నగర్, సాయి నగర్, సాయి గోకుల్ నివాస్ ప్రాంతాలలో విద్యుత్తు ఉండదని వినియోగదారులు సహకరించాలని లెనిన్ నగర్ ఏ ఈ ఆపరేషన్ రవి కుమార్ కోరారు. అదేవిధంగా

బడంగ్ పేట్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు 11 కేవీ ఫీడర్ పరిధిలో శనివారం నాడు ఉదయం 9 గంటల నుండి తొమ్మిది గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బడంగ్ పేట్ ఏ ఈ ఆపరేషన్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ రామిడి హిల్స్, బి ఆర్ ఆర్ కాలనీ, విశాఖ నగర్, సీఎంఆర్ కాలనీ, సి వై ఆర్ కాలనీ, ఎస్ ఎస్ రెడ్డి కాలనీ, వైయస్సార్ నగర్, రాజీవ్ గృహకల్ప, శ్రీ మారుతీ నగర్, వసంత విహార్, సప్తగిరి కాలనీ, చంద్ర విహార్ కాలనీ, మారుతి నగర్ కాలనీలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# బడంగ్ పేట్‌లో టిపివో కుర్చీ భర్తీ అయింది

**"బడంగ్ పేట్ టౌన్ ప్లానింగ్ అధికారిగా పి. కిరణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ"**



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 09): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో గత కొన్ని రోజులుగా ఖాళీగా ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారి ( టి పి వో) పోస్టు ఎట్టకేలకు భర్తీ అయ్యింది. గతంలో బడంగ్ పేట్ టి పి ఎస్ గా లాలప్ప విధులు నిర్వర్తించిన విషయం తెలిసిందే. తాజాగా గత నెల 30 తారీఖున జీ హెచ్ ఎం సి కీ బదిలీ అయ్యారు. ఆ పోస్ట్ ఖాళీ ఉండంతో నేటికీ కొత్త అధికారీ నారాయణపేట్ జిల్లా నుండి జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారిగా ఉన్న పి.కిరణ్ కుమార్ శుక్రవారం నాడు మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేట్ లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ లోని వివిధ శాఖల వారందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

# ధాన్యం కేంద్రాలపై అధికారుల తనిఖీ...

## ◆ రైతులకు నిబంధనలు వివరించిన అదనపు కలెక్టర్ హరి ప్రియ



ధాన్యం తూకం ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ (ఎఫ్ఏసీ) హరి ప్రియ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 9):** మేడ్చల్ జిల్లా లోని అలియాబాద్, శామిరపేట్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జిల్లా అదనపు కలెక్టర్ (ఎఫ్ఏసీ) జె.ఎల్.బి. హరిప్రియ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమెతో పాటు జిల్లా పౌరసరఫరాల అధికారి ఎం.శ్రీనివాస్ రెడ్డి,



జిల్లా మేనేజర్ ఎల్.సుగుణ బాయి, తహసీల్దార్ యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబట్టి, ఆరబెట్టి మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. వరికోత సమయంలో వరినూర్పిడి యంత్రాలు వినియోగంపై అవగాహన కల్పించారు. రైతులు ఒక క్రమబద్ధమైన పద్ధతిలో ధాన్యం తెచ్చేలా చూడాలని అన్నారు.ఇక కొనుగోలు కేంద్రాల్లో తగినంత హమాలీలను ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం ఉండేలా చూడాలని ఇన్‌చార్జ్‌లను ఆదేశించారు. వడ్లు దింపే సమయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు."రైతులు విక్రయించిన 48 గంటల్లోగా వారి ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయి," అని అదనపు కలెక్టర్ హరిప్రియ స్పష్టం చేశారు.అంతకుముందు, అధికారులు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు. చివరగా, అందరూ సమిష్టిగా పనిచేసి ప్రభుత్వ నిబద్ధతను చాటాలని ఆమె పిలుపునిచ్చారు.

# అగ్గనూర్,దేవనూర్ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ

## ◆ దేవనూర్ లో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ లో పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి జయసుధ



**యాలాల మేజర్ న్యూస్:(మే 09)**

అగ్గనూర్,దేవనూర్ గ్రామపంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ రికార్డ్స్ పరిశీలించారు, అగ్గనూర్ లో పల్లె ప్రకృతి వనం, డంపింగ్‌యార్డ్ నర్సరీ తనిఖీ చేశారు,ఈ సందర్భంగాజిల్లా పంచాయతీ అధికారి జయసుధ మాట్లాడుతూ.... ప్రజలకు సంబంధించిన సిటిజన్ లాగిన్ లలో వచ్చిన ఫిర్యాదులను ఆలస్యం చేయకుండ తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సూచించారు... సేంద్రియ ఎరువును శాస్త్రీయంగా తయారు చేసే మొక్కల పెంపకమునకు,వివిధ పంటలకు,కూరగాయల పంటలకు ఉపయోగించాలని అధిక ఎరువులను తయారు చేసే విధానాన్ని పరిశీలించారు, పంచాయతీ కార్యదర్శి రమాదేవితో మాట్లాడుతూ అన్ని రికార్డ్స్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అదేవిధంగా గ్రామంలో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేయించే విధంగా అవగాహన కల్పించాలని గ్రామంలో ఏర్పాటు చేసిన శానిటేషన్ జోన్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించినారు. దేవనూరు గ్రామంలో నర్సరీ గ్రామపంచాయతీ రికార్డ్స్ లను తనిఖీ చేశారు, గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్లో పాల్గొని పరిశీలించేసినారు.గ్రామంలో అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల కింద లబ్ధిదారులను ఎంపిక చేయాలని సర్వే కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని సూచించారు,ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ అధికారి వ్యవసాయ అధికారి శ్వేత ఉన్నారు,మండలంలో నూతనంగా ఏర్పాటు కాబడిన పెర్కంపల్లి తండా,దేవలతండకు సంబంధించి కంపోషట్లు నిర్మాణం కొరకు తీర్మానాలు పంపాలని చెప్పి లొకేషన్ గుర్తించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినారు. అదేవిధంగా వివిధ గ్రామ పంచాయతీలలో ఎంపీడబ్ల్యు వర్కర్లతో మాట్లాడుతూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని అదేవిధంగా ఆలస్యం కాకుండా వేతనాలు చెల్లించాలని సంబంధిత కార్యదర్శులను ఆదేశిస్తూ ఎంపీడబ్బులు వర్కర్లకు కూడా తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలీల ఎంపీ గాలి యాదయ్య వ్యవసాయ అధికారి శ్వేత పంచాయతీ కార్యదర్శులు రమాదేవి పావని సుధాకర్ తారక చారి తదితరులు ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు...



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి....

**దోమ, మేజర్ న్యూస్ ( మే 09):**



దోమ మండల పరిధిలో ని దాదాపూర్ గ్రామానికి చెందిన మంగలి శివకుమార్ వివాహం మద్దూర్ మండల కేంద్రానికి చెందిన మమత తో తిమ్మయిపల్లి గ్రామ శివారులోని ఎస్ జి గార్డెన్ లో శుక్రవారం వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో దోమ మండల మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, బిఆర్ఎస్ దోమ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, దోమ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, నాయకులు గురు చరణ్ గౌడ్, జగత్ రెడ్డి, జర్నలిస్ట్ శివ భాస్కర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ:

◆ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సి. ఉమా గౌరి
◆ మేడ్చల్ హెల్త్ సెంటర్లో సమీక్షా సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,9):**



జిల్లా స్థాయిలో ఆరోగ్య సేవల మెరుగుదల కోసం ప్రత్యేక కార్యాచరణ అవసరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. సి. ఉమా గౌరి అభిప్రాయపడ్డారు. మేడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శుక్రవారం ఆమె జిల్లా హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేటర్ డా. సునీతతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అత్యవసర చికిత్సకు తక్షణ స్పందన కల్పించేలా వైద్య సిబ్బంది రెడీగా ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు, బాలల టీకా కార్యక్రమాల నిర్వహణపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. సిబ్బందికి నిబంధనలపై అవగాహన పెంచేందుకు తగిన శిక్షణలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అధికార స్థాయిలో చర్చించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్నామని చెప్పారు. "ప్రతి ఉద్యోగి సేవా దృక్పథంతో నిబద్ధతతో పనిచేస్తే, జిల్లా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకంగా నిలుస్తారు" అని డా. ఉమా గౌరి స్పష్టం చేశారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత....

**మోమిన్ పెట్ ,మేజర్ న్యూస్ (మే 09):**

మోమి న్ పేట్ మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో విద్యుత్తు మరమ్మత్తుల కారణంగా శనివారం మండల పరిధిలోని దేవరంపల్లి ,చక్రంపల్లి, చీమలదరి, బాల్రెడ్డిగూడెం ,గ్రామాల్లో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# జాతీయ రక్షణ నిధికి రెండు లక్షల విరాళాలు ప్రకటించిన ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీ యాజమాన్యం

**తాండూరు/ యాలాల మేజర్ న్యూస్(మే 09):**

◆ విరాళాలు ప్రకటించిన ఫ్యాక్టరీ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి,సరళ రెడ్డి.

◆ శ్రీనివాస్ రెడ్డికి పెద్ద ఎత్తున ప్రశంసల వెల్లువ



వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం యాలాల మండల పరిధిలోని జెక్కపల్లి గ్రామ సమీపంలో ఉన్న ర్యాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్(ఆర్బిఓఎల్)ఫ్యాక్టరీ సేవకు శ్రీకారం చుట్టింది.ప్రపంచ వ్యాప్తంగా గడగడలాడిస్తున్న భారత దేశం,పాకిస్థాన్ యుద్ధ మేఘాలతో అల్లడిల్లిపోతున్న భారత సైన్యం కు అండగా ఉండేందుకు జాతీయ రక్షణ నిధికి సహాయం చేయడానికి ఫ్యాక్టరీ ముందుకు వచ్చింది.ఇందులో భాగంగానే శుక్రవారం నాడు ఆ ఫ్యాక్టరీ యాజమాన్యం రెండు లక్షల రూపాయల విరాళం ప్రకటించింది.జాతీయ రక్షణ నిధికి ఈ విరాళాలు అందజేశారు.దేశం రక్షణ కోసం పోరాడుతున్న సైనికుల సంక్షేమం కోసం ఈ నిధులు ఇస్తున్నట్లు ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీ యాజమాన్యం శ్రీనివాస్ రెడ్డి,ఆయన సతీమణి ఐన సరళ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఈ సహాయానికి మేము సైతం అండగా ఉంటాం అని ఆర్బిఓఎల్ ఉద్యోగులు ముందుకు వచ్చారు.ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ముందుకు రావడం తో పలువురు అభినందించారు

## భూ సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి




**గోపాలపేట మేజర్ న్యూస్ :** భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సూచించారు శుక్రవారం మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సు ను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు రెవెన్యూ సదస్సులో సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని భూ సమస్యలు ఉన్నవారు తగిన ఆధారాలు తీసుకువస్తే సహాయ కేంద్రంలో నమూనా ప్రో ఫార్ములా లో దరఖాస్తు పూరించి ఇస్తారని చెప్పారు ప్రజల తమ సమస్యల పట్ల ఆందోళన పడవలసిన అవసరం లేదని భూభారత ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు పరిష్కరించే ప్రయత్నం చేయాలని సక్సెస్ కు సంబంధించి వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశించారు గ్రామంలో 28 దరఖాస్తులు వచ్చాయని అన్నారు పైలెట్ ప్రాజెక్టు కింద గోపాల్పేట మండలాన్ని ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సు మే 5వ తేదీ నుండి మండలంలో ఆయా గ్రామాల్లో నిర్వహించగా ఇప్పటివరకు 322 దరఖాస్తులు రావడం జరిగిందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం తాసిల్దార్ పాండు రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అజూర్ సోలార్ పవర్ కంపెనీ ఎదుట రైతుల ధర్నా



**వెల్దండ. మేజర్ న్యూస్ :** అజూర్ సోలార్ పవర్ కంపెనీ అక్రమంగా కబ్జా చేసి ఆక్రమించిన మా భూమిని మాకు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఇర్లపల్లి మల్లమ్మ బి రాములు దంపతులు కుటుంబ సభ్యులు మధ్యదారులతో కలిసి శనివారం వెల్దండ మండల పరిధిలోని తుమ్మినోనీ పల్లి గ్రామ సమీపంలో కంపెనీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మల్లమ్మ రాములు మాట్లాడుతూ..రాచూర్ శివారులోని సర్వే నెంబర్లు 238,239 లలో 3-30 గుంటల భూమినీ 2006 సంవత్సరంలో కొనుగోలు చేశామని ,మాకు తెలియకుండా మా భూమిని కొందరు మోస పూరిత కాగితాలతో అమ్ముకుని మోసం చేశారని అన్నారు. ప్రస్తుతం మా భూమి అజూర్ సోలార్ పవర్ ప్లాంట్ వారి ఆధీనంలో ఉందని, ప్రస్తుతం చట్ట ప్రకారం పాసు పుస్త కాలు మా పేరు మీద ఉన్నాయని రైతులు తెలిపారు. అధికారులు , గ్రామ పెద్దలు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో కంపెనీ ఎదుట ఆత్మహత్య శరణ్యం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## జిల్లా ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ మరియు సూపరిండెంట్ డాక్టర్ రామ్ కిషన్ , డాక్టర్ నరసింహ జీవన్, సి ఎం ఓ డాక్టర్ రాఘవేంద్ర, ప్యాథాలజిస్ట్ డాక్టర్ సుందరీ దేవి, నర్సింగ్ సూపర్డెంట్ సువర్ణ, ప్రభావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పిటల్లో అడ్మిట్ అయిన రక్తసంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి, రక్తహీనత గల తల్లులకు, ఎమర్జెన్సీ బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ అవసరమయ్యే పేషెంట్ల కొరకు ఉపయోగించడం జరుగుతుందని వారు తెలిపారు ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంటుందని, రక్తదానం చేయడం వల్ల ఎలాంటి నష్టం లేదన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు అత్యవసర సమయాల్లో రక్తం అందించిన వారికి పునర్జన్మ ప్రసాదించిన వాళ్ళం అవుతాము. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన వాలంటీర్లకు డోనర్స్ లకు అభినందించారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఇట్టి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి సందర్భంలో ఎన్ ఓ ఏ ప్రెసిడెంట్ కవిత, జనరల్ సెక్రెటరీ రాజు, షబ్బీర్, ఓం ప్రకాష్, హనుమంతు, విజయకుమార్, దీక్షిత్ కుమార్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ముస్తఫా, వి విజయలక్ష్మి, జమున పాల్గొనడం జరిగింది.

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి సమ్మె నోటీస్**

**- ఎంశంకర్ నాయక్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** దశాబ్ద కాలాలు పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని కేంద్ర ప్రభుత్వానికి తిరుగుబాటు తప్పదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సానిటరీ ఇన్స్పెక్టర్ గణేష్ కు సిఐటియు సంఘం కార్మికుల ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలం పోరాటం చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకుంటే 29 చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులు పోరాటం చేసే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా కాలరాయడం సంగాల ఐక్యతతో ఉద్యమాలు చేయకుండా చీల్చివేసే ప్రయత్నం కోసమే ఇట్లాంటి చట్టాలు తీసుకొస్తున్నాడని ఆ చట్టాలు వెనక్కి తీసుకోవాలని ఉన్న చట్టాలను పునరుద్ధరించాలని మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అచ్చంపేట పట్టణంలో ర్యాలీనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి బి రాములు మున్సిపల్ కార్మికులు సాయిలు గంగయ్య సైదులు వెంకటయ్య బాలమ్మ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**- భావోద్వేగానికి గురైన బాధిత కుటుంబీకులు**

**- టియుడబ్ల్యూజేఐజేయు తమకు అండగా నిలిచిందనన్న బాధితులు**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమ ఫలాలను అందించేందుకు టీయూడబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా శాఖ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ భవన్లో జరిగిన జర్నలిస్టుల సంక్షేమం-ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యం అనే కార్యక్రమంలో నారాయణపేట జిల్లాకు చెందిన జర్నలిస్ట్లు యాదగిరి మహేష్( 6 టీవీ) , రాఘవేందర్ ( ఏబీఎన్ ఛానల్)ల ఆకస్మిక మృతి పట్ల జర్నలిస్టు సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ. 1 లక్ష చెక్కును టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ నేతృత్వంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. అలాగే విద్యార్థుల చదువు కోసం ప్రతినెల రూ.1000, మృతుని భార్యకు ప్రతినెల రూ. 3వేల పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. నారాయణపేట జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూజే ఐజేయు ఎంతగానో దోహదపడుతుందని కొవిడ్ బారిన పడిన ఎంతోమంది డెస్క్, వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం ఇప్పించడం జరిగిందని, జిల్లా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో సుమారు 230 మందికి పైగా జర్నలిస్టులతో జిల్లా ప్రథమ మహాసభను విజయం చేసి తమ సత్తాను బుజువు చేశామన్నారు. మాగనూరుకు చెందిన విలేకరి వెంకటపతి కుటుంబానికి కూడా ఇప్పటికే ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఇటీవల మృతి చెందిన ఉట్కూరు మండల ఉర్దూ రిపోర్టర్ కు సైతం వీలైనంత త్వరగా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా ఈ నెల చివరి వరకు పేట జిల్లాకు చెందిన జర్నలిస్టులకు జర్నలిస్టు కుటుంబాలకు హెల్త్ క్యాంపు నిర్వహించబోతున్నామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ యూనియన్ ఎంతో కట్టుబడి ఉందని జర్నలిస్టుల సంక్షేమమే తమ ప్రథమ లక్షమన్నారు. నారాయణపేట జిల్లా చరిత్రలో ప్రెస్ క్లబ్ తాత్కాలిక భవనం ఏర్పాటు చేసి జర్నలిస్టుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టామని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దిశా ఉమ్మడి జిల్లా బ్యూరో చేగూరి నరసింహులు, రఘు గణప, నక్క శ్రీనివాస్, ఆకుల రాజేష్, సంజీవ ప్రకాష్, విఠోబా తదితరులు పాల్గొన్నారు.

# నయాఫాసిజం అత్యంత ప్రమాదకరం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు**




**పాలమూరు మేజర్ న్యూస్:** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఫాసిజం అత్యంత ప్రమాదకరం అని,ఎర్రజెండా నీడలోనే పెట్టుబడిదారుల పీక మనచడమే గాక ప్రపంచ శాంతి వర్ధిల్లుతుందని సిపిఎం మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సోవిట్ సోషలిస్ట్ ఎర్రసైన్యం ఫాసిజంపై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానాలను భూస్థాపితం చేయడం ద్వారా ఎర్రజెండా నీడలో రష్యా సోషలిజం ఏర్పాటయిందని గుర్తు చేశారు. కమ్యూనిస్టు దేశాలను కూల్చి తిరిగి పెట్టుబడిదారీ వ్యవస్థను తీసుకురావడానికి చేసిన ప్రయత్నాలను తిప్పికొట్టింద న్నారు. ఎర్రజెండా నీడలో ప్రజల తిరుగుబాటు అభివృద్ధి చెందిన దేశాల్లో తప్ప వెనుకబడిన దేశాల్లో సాధ్యం కాదన్న చర్చ సోషలిస్టు దేశాల ఏర్పాటుతో అది నిజం కాదని తేలిందన్నారు. పెట్టుబడిదారీ దేశాలు తమ వ్యవస్థ 10 ఏళ్లకు ఒకసారి సంక్షోభంలోకి వెళతాయని నాడు మార్క్స్ అన్న విషయం నేడు మనం అనేక దేశాలలో చూస్తున్నామన్నారు. పుల్వామా దాడి మొదలుకొని నేటి కాశ్మీర్ లో 28 మంది మరణించడం వరకు పూర్తి బాధ్యత బిజెపి దే అన్నారు. ఇప్పటికైనా పాక్ దుశ్చర్యలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వరద సభ్యులు కిల్లె గోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కురుమూర్తి,పద్మ, నాయకులు కిష్టయ్య,ఖమర్ అలి చంద్రకాంత్, ప్రశాంత్, వి జనార్దన్,ఖాజమైనుద్దీన్, భరత్ పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాల అభ్యున్నతికై పాటుపడతాం

**- విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**- టెన్త్, ఇంటర్ ఫలితాలు బేస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించిన మైనార్టీ పెద్దలు**




**మక్తల్ మేజర్న్యూస్:** పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల అభ్యున్నతికై తమ వంతు పాటుపడతామని, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలనీ, 2024- 25 విద్యా సంవత్సరంలో టెన్త్, ఇంటర్ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందాన్ని మైనార్టీ పెద్దలు ఎంతగానో అభినందిస్తూ సన్మానించారు. నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో శుక్రవారం మత పెద్దలు మైనార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో పాఠశాల యందు తీసుకోవాల్సిన పనులు, పాఠశాల డెవలప్మెంట్ పనుల గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. మైనార్టీ గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు పెంచే విధంగా తమ వంతు కృషి చేస్తామని మైనారిటీ పెద్దలు తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరము పదవ తరగతి, ఇంటర్మీడియట్ యందు 100% ఉత్తీర్ణత సాధించినందుకు ప్రిన్సిపాల్ ఏలిజబెత్ రాణిని, అధ్యాపకులైన ఆఫీస్ సబార్డినేట్ అస్మా, బాటని జూనియర్ లెక్చరర్ గోరీలను శాలువతో ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలోమత పెద్దలు మౌలానా అలిమ్ కౌసర్, ఖాజీ షాబుద్దీన్,ఏఎంసీ డైరెక్టర్లు శాలంబిన్ ఉమార్,మొహమ్మద్ ఫయాజ్,మాజీ కౌన్సిలర్ అన్వార్ హుస్సేన్, టిఆర్ఎస్ నాయకులు మన్నాన్ ,మున్వార్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూముకుంటలో పునరావాస - పునరుపాధి కల్పన గ్రామసభ

- ఎలివేటెడ్ కారిడార్ కోసం భూసేకరణ లో పూర్తిగా నష్టపోయిన కుటుంబాలకు రూ.11.64 లక్షలు
- ప్రభావితులకు రూ.6 లక్షల చొప్పున పరిహారం
- అదనపు కలెక్టర్ జేఎల్బీ హరిప్రియ



భూమి కోల్పోయిన బాధితులకు వివరాలు వెల్లడిస్తున్న హరిప్రియ

**మేడ్చల్ జిల్లా, ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే, 9):** ప్యారడైస్ జంక్షన్ నుండి షామీర్‌పేట ఓఆర్ఆర్ జంక్షన్ వరకు ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం తూముకుంట, హకీంపేట్ గ్రామాల్లో భారీ స్థాయిలో భూసేకరణ చేపట్టనున్నారు. మొత్తం 66,225 చదరపు గజాల భూమి, 5 ఎకరాలు 2 గుంటలు భూమి హకీంపేట్ పరిధిలో, దేవరయంజాల్‌లో 5,082 చదరపు గజాల భూమి మరియు 3 ఎకరాలు 34 గుంటల భూమిని సేకరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పునరావాస, పునరుద్ధరణ పథకాలపై స్థానికులకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం తూముకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో రీసెటిల్‌మెంట్ అండ్ రిహ్యాబిలిటేషన్ (ఆర్ ఆర్) పథకానికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాను అధికారులు వెల్లడించారు. అధికారుల ప్రకారం, భూమిని పూర్తిగా కోల్పోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 11.64 లక్షల చొప్పున, ప్రభావితులుగా గుర్తించిన కుటుంబాలకు రూ. 6 లక్షల చొప్పున పరిహారం అందించనున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (ఎఫ్ఏసీ – రెవెన్యూ) హరిప్రియ మాట్లాడుతూ, "ప్రభుత్వం భూసేకరణతో ప్రభావితులైన ప్రజల హక్కులు పరిరక్షించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. పరిహారం పంపిణీ మరియు పునరావాస పథకాలను పూర్తిగా పారదర్శకంగా అమలు చేస్తాం," అని హామీ ఇచ్చారు.

ఈ గ్రామసభలో ఎస్డీసీ (ఇండస్ట్రీస్) శ్యామ్ ప్రకాష్, షామీర్‌పేట తహసీల్దార్ యాదగిరి రెడ్డి, రెవెన్యూ, ఎఫ్ జి శాఖల అధికారులు, తూముకుంట మున్సిపాలిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. భూసేకరణ ప్రక్రియ, పరిహార విధానాలపై స్థానికులకు సమగ్ర సమాచారం అందించారు.


సమావేశంలో పాల్గొన్న రైతులు తదితరులు

# మైనారిటీ హక్కుల పోరాట సమితి కమిటీ ఎన్నిక

- ఏకగ్రీవంగా మండల ఇంచార్జిగా అక్బర్ బాబ ఎన్నిక
- అధ్యక్షుడిగా మొహమ్మద్ అహ్మద్ ఎంపికయ్యారు
- నూతన కమిటీకి ఘనంగా సన్మానం

**యాలాల మేజర్ న్యూస్:(మే 09)** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీ హక్కుల పోరాటానికి సంబంధించిన కార్యక్రమాలు అనేకమందిని ఆకర్షిస్తున్నాయి. యాలాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహాబ్ ఆధ్వర్యంలో యాలాల మండల కమిటీ ఎన్నికలు ప్రత్యేకంగా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంఘాలు, యువత, ప్రజా ప్రతినిధులు పాల్గొని, తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంతో పాటు, కమిటీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారు, ఈ ఎన్నికలలో ఏకగ్రీవంగా మండల ఇంచార్జిగా అక్బర్ బాబాను ఎన్నిక మైనారిటీ హక్కుల కోసం చేసిన కృషి, అనుభవం నాయకత్వం కారణంగా ఈ పదవికి ఎంపిక అయ్యాడు. అక్బర్ బాబా మాట్లాడుతూ, "మా కమిటీ ద్వారా మైనారిటీ ప్రజల హక్కుల పరిరక్షణ అభివృద్ధికి కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా మొహమ్మద్ అహ్మద్ ఎంపికయ్యారు. ఆయన మాట్లాడుతూ, "మా సంఘం ద్వారా మైనారిటీలు తమ హక్కులను తెలుసుకుని, వాటి కోసం పోరాటం చేయడానికి ప్రోత్సహించబడతారు. ఈ కమిటీ యాలాల మండలంలోని మైనారిటీ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుంది" అని అన్నారు.

అబ్దుల్ వాహాబ్ నాయకత్వం: ఈ ఎన్నికలు మైనారిటీ హక్కుల పోరాటానికి ఒక మైలురాయిగా మారనున్నాయి. .ఆయన మాట్లాడుతూ, "ప్రజల మద్దతుతో ఈ కమిటీ పనిచేస్తుంది. మేము ప్రతి మైనారిటీ వ్యక్తి హక్కుల కోసం పోరాడుతాము"అని నమ్మకం వ్యక్తం చేశారు. సమాజానికి సమర్పణ కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులు మండల ఇంచార్జిగా అక్బర్ బాబా, అధ్యక్షులు మొహమ్మద్ అహ్మద్, కార్యనిర్వాహక అధ్యక్షులు మెహరాజ్, ప్రధాన కార్యదర్శి వాసీద్ ఖాన్, సభ్యులు, అబ్దుల్ రజాక్, అబ్దుల్ జబ్బార్, మొహమ్మద్ మౌలానా తాండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ జలీల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సమాజానికి సేవ చేయాలని, మైనారిటీ ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో మైనారిటీ సంఘాల ప్రతినిధులు, యువత, స్థానిక ప్రజల సందేశాలు, అభిప్రాయాలు అందించారు, వారి అనుభవాలను పంచుకున్నారు. భవిష్యత్తు ప్రణాళికలు ఈ ఎన్నికల తరువాత, యాలాల మండల కమిటీ కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. అన్నారు ముఖ్యంగా, మైనారిటీ ప్రజల సమస్యలు, విద్య, ఆరోగ్య, ఆర్థిక భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.



## శుభ కార్యం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 9):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కుదురుమళ్ళ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్ అన్న కూతురు నిశ్చితార్థం వేడుకలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను పార్టీ నాయకులతో కలిసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, చాంద్ పాషా, మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రావణ్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు రవి గౌడ్, యూత్ అధ్యక్షుడు అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి:

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 9):** ముఖ్యమంత్రి సహాయ నిధి అనేక నిరుపేద కుటుంబాలకు ఆశాజ్యోతి అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన శశిరేఖకు ప్రభుత్వం తరపున మంజూరైన రూ. 52 వేల చెక్కును బాధిత కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి సకాలంలో చేరాలి. ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**యాలాల మేజర్ న్యూస్ (మే 09)** మండల%శీ%లోని రాఘవపూర్ గ్రామానికి చెందిన మ్యాతరి అనంతయ్య, పగిడ్యాల్ గ్రామనికి చెందిన నేతి వెంకటమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నందున వైద్య ఖర్చుల సహాయం కోసం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకపోగా వెంటనే స్పందించిన స్థానిక నాయకుల ద్వారా బాధితులు రాఘవపూర్ మ్యాతరి అనంతయ్య కు రూ. 2,50,000/- (రెండు లక్షల యాభై వేలు) పగిడ్యాల్ గ్రామనికి చెందిన నేతి వెంకటమ్మ కు రూ. 2,50,000/- ఎల్ఓసీని మంజూరు చేయించాడు. స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు,



## గుండెల్లో గుబ్బులు పుట్టిస్తున్న...

# గుర్రంగూడలో బహుళ అంతస్తులు

- ⇨ "కళ్ళు మూసుకున్నాం-
- ⇨ కట్టేసుకోండి కార్పొరేషన్ అధికారులు"
- ⇨ ఔట్సోర్సింగ్ వల్లే.. మనవాళ్లే అని ధీమా.!
- ⇨ "ప్రతిపక్ష వాళ్ళు అధికారుల దృష్టికి తెస్తున్న వినతి పత్రాలు చెత్త బుట్ట పాలవుతున్నాయి"

**బాలాపూర్ మేజర్ న్యూస్( మే 09):**

బడంగ్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడలో ఎటు చూసినా గుండెల్లో గుబులు కలిగించే బహుళ అంతస్తులు దర్శన మిస్తున్నాయి. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేక ప్రభుత్వ భూములు, పార్క్ స్థలాలు, చెరువు నాలాలు అక్రమాలకు గురిఅవుతున్నాయి, అధికారుల వరుస చూస్తే కళ్ళు మూసుకున్నాం కట్టేసుకోండి అనే చందంగా తయారయ్యిందని స్థానికులు ముక్కుపై వేలేసుకుంటున్నారు. కార్పొరేషన్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ ఉండడంతో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ఇక కొంతమంది కబ్జాదారులైతే అడుగు ముందుకు వేసి మరొక నాలుగు ఐదు అంతస్తులు అధికంగా నిర్మించుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ముఖ్యంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ పరిసర ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు విస్తృతంగా కొనసాగుతున్నాయనీ పలువురు వాపోతున్నారు. ఎక్కడ స్థలం ఉంటే రాత్రికి రాత్రి కబ్జా చేసి బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. కార్పొరేషన్లు ఏ శాఖల వాళ్ళైనా అధికారులు మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్నారనీ ప్రతిపక్ష వాళ్ళు వినతి పత్రాలతో వారి దృష్టికి తెస్తున్న పట్టించుకునే వారు కరువయ్యారు. అక్రమ నిర్మాణాల వెనుక అధికార పార్టీ పెద్దల అండదండాలు తమకు ఉన్నాయి అనే ధీమాతో ఇష్ట రీతన కబ్జాదారులు రెచ్చిపోతున్నారనీ స్థానికులు అనుకుంటున్నారు. సాయంత్రం ఖాళీగా ఉన్న స్థలం తెల్లారి, లేచేసరికి బహుళ అంతస్తులు వేలుస్తూ ఉండడం అధికారుల చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుందని తెలిపారు.



### టౌన్ ప్లానింగ్ సెక్షన్లో పడకేసిన పాలన

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత కొన్ని రోజులగా టిపిఓ సీటు ఖాళీగా ఉండడంతో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టు ఖాళీగా ఉండడంతో విభాగానికి సంబంధించిన అప్లికేషన్లు పెండింగ్లో ఉంటున్నాయనీ పలువురు వాళ్లు అంటున్నారు. బడంగ్ పేట్ విస్తీర్ణం ఎక్కువని జనాభా దాదాపు 1.60 లక్షల ఉండడంతో రోజుకో కొత్త కాలనీ దాదాపు పుట్టుకొస్తుంది. ఆయా కాలనీలలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తుల భవనాలకు అంతే లేకుండా పోతుందినీ కాలనీవాసులు వాపోతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్లో కొంతకాలంగా టౌన్ ప్లానింగ్ గా ఏ అధికారులు ఇన్చార్జీలగా వ్యవహరించకపోవడంతో ఇక్కడ అక్రమ నిర్మాణాల వైపు వారు కన్నెత్తి చూడకపోవడంతో అక్రమ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. టౌన్ ప్లానింగ్ శాఖపై ఏఅధికారికి పట్టు లేకపోవడంతో అనేక అవకతవకులకు అక్రమాలకు అడ్డే లేకుండా పోయిందినీ చెప్తున్నారు. 32 డివిజన్లతో విస్తరించి ఉన్న బడంగ్ పేట్లో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ తో పాటు ఇద్దరు టీపీఎస్ సిబ్బంది కూడ అవసరం కానీ విభాగ అధిపతి పోస్టు ఖాళీగా ఉంటేనే పట్టించుకోనివారు ఆ అధికారి లేకపోతే ఎవరు పట్టించుకుంటారని ప్రజలు అనుకుంటుంటే టిపీఓ లేకపోతే మన పని మనం చక్కబెట్టుకోవచ్చు కబ్జాదారులు ఆనంద పడుతున్నారు. కార్పొరేషన్ లో అనేక అక్రమాలు భూ స్థలాల కబ్జాలు, పార్కుల కబ్జాలు, నాలాల కబ్జాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష నాయకులు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తెస్తున్న వినతి పత్రాలు చెత్తబుట్ట పాలవుతున్నాయి తప్ప క్షేత్రస్థాయిలో సమస్యకు పరిష్కారం లభించడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ఒకసారి బడంగ్ పేట్ వైపు కన్ను వేస్తే కబ్జాదారులలో కదలికవచ్చే అవకాశం ఉంటుందని స్థానికులు అంటున్నారు.





## అశ్రునయనాల మధ్య సిఆర్పిఎఫ్ జవాన్ తిక్క సందీప్ అంత్యక్రియలు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 08):**

అశ్రునయనాల మధ్య సిఆర్పిఎఫ్ జవాన్ తిక్క సందీప్ అంత్యక్రియలు శుక్రవారం ఆయన స్వగ్రామమైన ఘట్‌కేసర్ లో ముగిసాయి. లంకపల్లి అడవిలో మావోయిస్టులు అమర్చిన మందు పాతరపేలి అసువులు బాసిన ఘట్‌కేసర్ కు చెందిన తిక్క సందీప్ భౌతికకాయం గురువారం రాత్రి ఆయన నివాసానికి చేరింది. తొలుత సందీప్ భౌతిక కాయాన్ని యంనంపేట చౌరస్తా నుండి అశేష జనవాహిని మధ్య భారీ బైక్ ర్యాలీ మధ్యన అంబేద్కర్ నగర్ లోని ఇంటికి చేర్చారు. మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎంపీ ఈటెల, కలెక్టర్ గౌతం, రాచకొండ సిపి సుధీర్ బాబు, డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మాజీ ఎంపీపీలు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ లుదసందీప్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.సందీప్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఘట్‌కేసర్ ప్రధాన వీధుల గుండా శవయాత్ర నిర్వహించి రెవెన్యూ కార్యాలయం సమీపంలోని స్మశాన వాటికలో ప్రభుత్వ లాంఛనాల ప్రకారం మూడు రౌండ్లు గాల్లోకి పోలీసులు కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించి అంత్యక్రియలు పూర్తి చేశారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య.....

## "బడిబాటను విజయవంతం చేయాలి ఎంఈఓ పాండు

**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 09) :**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ లోని ఎస్సీ కాలనీ, శ్రీకాంత్ కాలనీ, ఉదయ నగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలోనే ఉచిత నాణ్యమైన విద్య లభిస్తుందని పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్ , ఏఐ డిజిటల్ క్లాస్ కంప్యూటర్ తో కూడిన విద్య ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో బోధించడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఖర్చుతో కూడుకున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు కాకుండా ఉచిత విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు . ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సి ఆర్ పి కిషన్ పాల్గొన్నారు.



## వీరజవాన్‌కు ఘన నివాళి



**కీసర, మేజర్ న్యూస్ (మే 9):**

ఛత్తీస్‌ఘడ్‌లో నక్సలైట్లు పెట్టిన మందుపాతర పేలుడులో వీర మరణం పొందిన జవాన్ తిక్క సందీప్ (28)కు కీసర మండల అంబేద్కర్ సంఘం ఘన నివాళి సమర్పించింది. మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు ు "దేశానికి సేవచేస్తూ ప్రాణత్యాగం చేసిన సందీప్ త్యాగం మరవలేనిది. అతని కుటుంబానికి సంఘీభావంగా మేము నిలుస్తాం" అని పేర్కొన్నారు. సందర్భంగా నిర్వహించిన సంతాప సభలో గోధుమకుంట మాజీ ఎంపిటిసి మంచాల పెంటయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, మండల అంబేద్కర్ నాయకులు టి.శ్రీనివాస్, శంకరయ్య, బంటు శ్రీనివాస్, కీసర గ్రామ అంబేద్కర్ కమిటీ సభ్యులు సాయిలు, ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, ఆగమయ్య, రాకేష్, సుమన్ బన్నీ, గంగాధారీ శ్రీరాములు, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణలో హస్నాబాద్ యువకులు





**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 9):**
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన యువకులు ఆర్మీ ఉద్యోగాలు సాధించి దేశ రక్షణలో భాగ స్వాములవుతున్నారు. మొదటగా గ్రామానికి చెందిన ఇంతి యాజ్ అలీ ఆర్మీలో జవాన్ గా చేరి దళ కామాండర్ స్థాయికి ఎదిగి 1971లో జరిగిన యుద్ధంలో పాల్గొన్నారు. అనంతరం 1982లో జరిగిన కార్గిల్ యుద్ధ సమయంలో అప్పటికే పదవీ విరమణ పొందిన ఇంతియాజ్ అలీ సేవలను ఆర్మీ మళ్ళీ వినియోగించుకుంది. యువకులు గ్రామంలో మాజీ సైనికులను స్ఫూర్తిగా తీసుకుంటూ ఉద్యోగం కోసం వేరే ప్రయత్నం చేయరు.. దేశ రక్షణలో భాగ స్వాములు అయ్యేందుకే ఇష్టపడతారు. దాదాపు 100 మంది ఆర్మీలో కొనగుతూ ఢిల్లీ, బెంగళూరు, కోల్ కత్తా, అరుణచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. దీంతో హస్నాబాద్ గ్రామం ఆర్మీ సైనికుల గ్రామంగా పేరొందింది. వ్యవసాయం తప్ప మరే ఆదాయం లేకపోవడం తో హస్నాబాద్ యువత చిన్న తనం నుంచే ఆర్మీలో చేరాలని ఆశిస్తుంటారు. యువత దేశ రక్షణలో కొనగుతున్న కారణంగా సాధారణ రోజుల్లో గ్రామం బోసిపోయి కనిపిస్తుంది. ప్రతీ ఆరు నెలలకోసారి ఆర్మీ సైనికులు సెలవుపై గ్రామానికి చేరుకోవడంతో ఆ నెల రోజుల పాటు గ్రామంలో పండగ వాతావరణం నెలకొంటుంది. కుటుంబ పోషణే కాకుండా దేశంపై ఉన్న భక్తితోనూ గ్రామ యువకులు ఆర్మీలో చేరుతున్నారు. ప్రస్తుతం భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకోవడంతో దేశంలోని వివిధ రాష్ట్రలో విధులు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన సైనికులను జమ్మూ కశ్మీర్ ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. ఆపరేషన్ సింధూర్ లో పాల్గొనే అవకాశం హస్నాబాద్ గ్రామ సైనికులకు దక్కడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఏడాది గ్రామం నుంచి యువకులు ఆర్మీలో చేరడాన్ని చూస్తుంటే వారికి దేశంపై ఉన్న అభిమానం ఏంటో స్పష్టం అవుతోంది.



## దేశ సేవలో భాగ స్వామ్యం గర్వంగా ఉంది

**ఆశప్ప, నాయక్ సుబేదార్**
దేశ సేవలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉంది. ప్రస్తుతం భారత్-పాక్ మధ్య జరుగుతున్న యుద్ధ విధుల్లో ఉన్నాను. దేశ రక్షణలో ప్రాణాలకు తెగించి ప్రత్యర్థిపై యుద్ధం చేయడమే లక్ష్యం.

# కోటిపల్లి ప్రాజెక్టుకు మహర్దశ

## ప్రాజెక్టు మరమ్మతుకు 89.30 కోట్ల మంజూరు

## తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 9 :-**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలు గడిచిన టీఆర్ఎస్ ప్రభుత్వం వికారాబాద్ కోట్ పల్లి ప్రాజెక్టు మరమ్మత్తు చేయడంలో విఫలమయిందని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాకి గుండెకాయ లాగా ఉన్న కోట్పల్లి ప్రాజెక్టు మరమ్మతులకు సీఎం రేవంత్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పలుమార్లు విన్నవించగా ప్రాజెక్టు మరమ్మత్తుల నిమిత్తమై 89.30 కోట్ల రూపాయలను మంజూరు చేసి జీవో విడుదల చేయడం జరిగిందని పేరుకొంటూ కోటిపల్లి ప్రాజెక్టుతో పాటు తాండూరు నియోజకవర్గ ప్రజలకు ఈ నీటిని అందిస్తే రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు అతి త్వరలో టెండరు ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభిస్తామని తెలిపారు వారం రోజులలో జుంటుపల్లి ప్రాజెక్టుకు కావలసిన నిధులను మంజూరు చేయడానికి సీఎం దగ్గర ఫైల్ ఉందని పేర్కొన్నారు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పనిని నెరవేరుస్తామని పేర్కొన్నారు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆమెను నెరవేర్చి ప్రజలకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు తాండూరు నుండి వికారాబాద్ వరకు రోడ్డు పనులను త్వరలో పూర్తి చేస్తామని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జర్నీ నాగప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు



# భూభారతీ చట్టం రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**: తహశీల్దార్ అశోక్ కుమార్**

**... కీసర మండలంలో 130 దరఖాస్తులు స్వీకరణ**

**కీసర, మేజర్ న్యూస్ (మే, 9):**
రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కీసర మండల తహశీల్దార్ యు. అశోక్ కుమార్ అన్నారు.భూభారతి చట్టం%-%2025 అమలులో భాగంగా మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాలో రెవెన్యూ సదస్సులు సజావుగా కొనసాగుతున్నాయి. శుక్రవారం కీసర మండలంలోని అహ్మద్ గూడ, నాగారం, భోగారం రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో మండల తహశీల్దార్ అశోక్ కుమార్ పాల్గొని రైతులతో భూసంబంధిత అంశాలపై ప్రత్యక్షంగా చర్చించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది రైతులకు సహకరించాలని ఆదేశించారు.

***శుక్రవారం 130 దరఖాస్తులు:***
భోగారం రెవెన్యూ పరిధిలో 88 ధరకాస్తులు, నాగారం రెవెన్యూ పరిధిలో37, అహ్మద్ గూడ రెవెన్యూ పరిధిలో 05 దరఖాస్తులు స్వీకరించామని అధికారులు తెలిపారు. మొత్తం 130 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రజల స్పందనపై సంతృప్తి వ్యక్తం చేసిన తహశీల్దార్, సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించి రెవెన్యూ అధికారులకు ధరకాస్తుల స్వీకరణ పై సూచనలు చేశారు. ఈ సదస్సులలో రెవెన్యూశాఖ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

